తెలుగు తేజం

భాషా పటిమ పోటీలు

3

కౌశల విభాగం

నిర్వహణ

తానా – తెలుగు పరివ్యాప్తి బృందం

తెలుగు తేజం
భాషా పటిమ పోటీలు ఎందుకు ?

ప్రవాస భారతీయ బాలలకు తెలుగు భాష పట్ల ఆసక్తిని కలిగించాలి. చదవటం, రాయటం ఒక ఆటలాగా తేలికగా నేర్పించాలి. ఈ పోటీల వల్ల భాషతో పాటు తెలుగు గొప్పదనాన్ని, మాధుర్యాన్ని, సంస్కృతిని వారు తెలుసుకుంటారు.

1. కిశోర విభాగం : 5 - 10 ఏళ్ల వయసు

2. కౌమార విభాగం : 11-14 ఏళ్ల వయసు

3. కౌశల విభాగం: 15-18 ఏళ్ల వయసు

ఇలా మూడు వయో వర్గాల వారికి - వారి అవగాహన, గ్రహణ శక్తిని బట్టి పోటీలు జరుగుతాయి.

తమ భాషా పరిజ్ఞానాన్ని బట్టి ఎవరైనా తమ వయసు కంటే పై విభాగం పోటీలో పాల్గొన వచ్చు. కింది విభాగం పోటీలో మాత్రం పాల్గొనడానికి అనర్హులు. పోటీలలో పాల్గొనే వారి వయసును వారి తల్లిదండ్రులు నిర్ధారించాలి.

అసలు ఈ పోటీల ఉద్దేశం ఏమిటి?

ఖండాంతరాలు దాటి వెళ్లి మన తెలుగు వారు తెలుగుని ఆచరిస్తూ, కాపాడుతూ ఉండటం ఆనంద దాయకం.

అమ్మతనం - కమ్మదనం
కల బోసిన తెలుగు
తేనెలోని తియ్యదనం
వడ బోసిన తెలుగు
అమృతాన్ని సేవించిన
అనుభూతే తెలుగు!

తెలుగంటే మమకారం
తెలుగంటే సంస్కారం
తరతరాల చరిత్రకు
తరగని సిరి తెలుగు
ఎల్లలు దాటి ప్రపంచాన్ని
ఏలుతున్న తెలుగు!
తెలుగు లేని నేల లేదు
తెలుగులు లేని దేశం లేదు
16 కోట్ల మందికి
జీవ భాష తెలుగు

మాతృభాష నున్నది
తల్లి పాల గుణమే!
తెలుగులోన మాట్లాడి
తీర్చు అమ్మ రుణమే!

చమత్కారాలు భాషించే
చక్కెర తీపి తెలుగు
హృదయాన్ని పలికించే
సుహృద్భాష తెలుగు

అందుకే

అక్షరాలతో ఆటలాడి
పదాలతో సయ్యాటలాడి
తెలుగు తేజాన్ని పెంచుదాం
భాషా పటిమను పంచుదాం!

విజయ రహస్యం

తెలుగు తేజం భాషా పటిమ పోటీల పాఠ్య ప్రణాళిక పుస్తకం ఒక నమూనా మాత్రమే! ఇది మీకు మార్గదర్శిగా ఉపయోగపడుతుంది. ఇందులో నుంచి 50 శాతం ప్రశ్నలు మాత్రమే పోటీలో అడిగే అవకాశం ఉంది.
మిగతావి అనుబంధమైన ప్రశ్నలు ఉంటాయి. అందుకే ప్రతి అధ్యాయంలోనూ ముందుగానే కనీసం మూడు కొత్త ఉదాహరణలు సిద్ధం చేసుకోండి. అడిగిన వెంటనే కొత్త ఉదాహరణలు చెప్పిన వారికి విజయం తప్పదు!

చిన్న మాట

వీలైతే పెద్ద బాలశిక్ష తిరగేయండి. మీకు కావలసిన చాలా కొత్త ఉదాహరణలు దొరుకుతాయి.

తెలుగు తేజం

భాషా పటిమ పోటీలు

కౌశల విభాగం 3

15-18 వయసు వారి కోసం

రూపకల్పన

డా॥ ప్రసాద్ తోటకూర

చినసత్యం వీర్నపు

రచన

చొక్కాపు వెంకటరమణ

ముఖచిత్రం

దుండ్రపల్లి బాబు

నిర్వహణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం

తానా – తెలుగు పరివ్యాప్తి బృందం

పెద్దల మాట

ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న తెలుగు వారందరికి నమస్కారం! తానా (TANA) మన మాతృ భాష తెలుగు అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుందనేది మీ అందరికి విదితమే. తానా ప్రపంచ సాహిత్య వేదిక, చైతన్య స్రవంతి, సాంస్కృతిక కళలు, పాఠశాల ద్వారా తెలుగు పరివ్యాప్తికి అనేకమంది సాహితీ దిగ్గజాలు, కళాకారులు, యువత మరియు పిల్లలను ప్రోత్సహించి మంచి మంచి కార్యక్రమాలు మీ ముందుకు తీసుకురావడంలో నిరంతరం కృషి చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. తానా (TANA) 'మన యువతే మన వారసత్వం' అని గట్టిగా నమ్ముతుంది. తానా తెలుగు పరివ్యాప్తి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చినసత్యం వీర్నపు మరియు వారి బృందం వినూత్నంగా మీ ముందుకు తీసుకువస్తున్న 'తెలుగు తేజం పోటీలు ' పాఠ్య ప్రణాళికలు పిల్లలకు తెలుగుపై మక్కువ కలిగిస్తుందని, ప్రతిభాపాటవాలు పెంచుకోవడంలో దోహదపడుతుందని విశ్వసిస్తున్నాను. ఈ పోటీలలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. రాబోయే కాలంలో తానా (TANA) తెలుగు భాషాభివృద్ధి, పరిరక్షణ, విశిష్టత కోసం మరిన్ని కార్యక్రమాలు మీ ముందుకు తీసుకువస్తుంది అని ఆశిస్తూ... పిల్లలకు తెలుగు నేర్పించండి. ఇంటిలో తెలుగులోనే మాట్లాడండి. మన భాషను బ్రతికించండి. తెలుగు భాష పరివ్యాప్తికి తోడ్పడండి. సర్వేజన సుఖినోభవంతు!...

- అంజయ్య చౌదరి లావు, తానా అధ్యక్షులు (2021-2023)

దాదాపు ఐదు దశాబ్దాలుగా తెలుగు భాష, సాహిత్యం, ఆచార వ్యవహారాలను ప్రవాస దేశంలో పరిరక్షించి పరివ్యాప్తం చెయ్యడంలో తానా సంస్థ చేస్తున్న కృషి సర్వ విదితమే. తానా సంస్థ ఆవిర్భవించిన (1977) తొలి రోజులతో పోల్చితే ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ తెలుగువారి సంఖ్య అనూహ్యం. జనాభా పెరుగుదలతో పాటు సవాళ్ళూ పెరుగుతూనే ఉన్నాయి. కాని అన్ని రంగాలలోను మన రెండో తరం, మూడో తరం తెలుగు సంతతి వారు సాధిస్తున్న ప్రగతి ఎంతైనా శ్లాఘనీయం. ఈ ఉన్నతికి తెలుగు మూలాలున్న తల్లిదండ్రులు వారి పిల్లలకు అందిస్తున్న ప్రోత్సాహం వెల కట్టలేనిది.

అమెరికాలో తెలుగువారు ఎక్కడ ఏ స్థితిలో ఉన్నా మన అందర్నీ కలిపి ఉంచేది మధురమైన మన తెలుగు భాష. ఈ భాష పరంపరగా కొనసాగడం కోసం, పిల్లలలో భాషానురక్తి కల్గించడం కోసం తానా-తెలుగు పరివ్యాప్తి కమిటీ తెలుగు తేజం పోటీలు నిర్వహించి పిల్లలలో పోటీ తత్వం పెంచడం ముదావహం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం మనందరి విజ్ఞత.

- డా॥ ప్రసాద్ తోటకూర, తానా పూర్వాధ్యక్షులు, నిర్వాహకులు-'తానా ప్రపంచ సాహిత్య వేదిక'.

'దేశ భాషలందు తెలుగు లెస్స'. అమ్మ రూపమే భాష. అమృత జలపాతం - నా తెలుగు భాష. జగత్తు లో ఆది గురువు 'అమ్మ'. అమ్మ పిల్లలకు నేర్పే భాషే 'మాతృ భాష'. ప్రవాసంలో నివసిస్తున్న భావితరాల కోసం తానా (TANA) తెలుగుపరివ్యాప్తికి, కళలు, సాహిత్యంపై చేస్తున్న సేవ అనిర్వచనీయం. తల్లిదండ్రులు పిల్లలకు మాతృభాష ప్రాముఖ్యాన్ని చిరు ప్రాయం నుంచి నేర్పిస్తే వారికి భాషపై మక్కువ పెరిగి, భాషాభివృద్ధికి, తెలుగు భాషా పరిరక్షణకు దోహదపడుతుంది. అలా తెలుగుపై ఆసక్తి వున్న చిన్నారులకి మన భాషపై పటిమ పెంపొందించుకోవడానికి చేయూతగ తానా తెలుగు పరివ్యాప్తి బృందం వారు నిర్వహిస్తున్న 'తెలుగు తేజం పోటీల' పాఠ్యప్రణాళికలు దోహదపడతాయి. ఈ కార్యక్రమం లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి, నిర్వహణలో ప్రత్యేకంగా సహాయ సహకారాలు అందిస్తున్న చొక్కాపు వెంకటరమణ, డా॥ తోటకూర ప్రసాద్, మురళి వెన్నం, సతీష్ కొమ్మన, ఫణి కంతేటి, తానా పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తానా కార్యవర్గ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు. పిల్లలకు తెలుగు నేర్పించండి, ఇంటిలో తెలుగులోనే మాట్లాడండి, తెలుగు భాష పరివ్యాప్తికి చేయిచేయి కలపండి, భాషాభివృద్ధికి చేయూతనివ్వండి.

- చినసత్యం వీర్నపు, చైర్మన్, తానా తెలుగు పరివ్యాప్తి బృందం (2021-2023)

తెలుగు భాష పరిమళం, మాధుర్యం గురించి మన తరంతో పాటు భావి తరాలకు సైతం మక్కువ పెంచే దిశగా 'తానా' మంచి కవులు, సాహితీ వేత్తలను మీ ముందుకు తీసుకు వస్తూ, తెలుగుభాష పరిరక్షణ, ఉనికి కోసం చేస్తున్న కృషి అభినందనీయం. 'తానా'తెలుగు సాహిత్యం, తెలుగు భాష పరివ్యాప్తి పై పలు మాధ్యమాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాల్లో మీతో పాటు మీ పిల్లలను భాగస్వాములను చేసి, మరిన్ని కార్యక్రమాలను మీ ముందుకు తీసుకురావడానికి సహకరించాలని కోరుకుంటూ...

-సతీష్ కొమ్మన, ప్రాంతీయ ప్రతినిధి, డాలస్



తెలుగు భాషను ప్రవాస భారతీయ బాలలకు, యువ జనులకు మరింత చేరువ చేసేందుకు తానా - తెలుగు పరి వ్యాప్తి బృందం చేపట్టిన 'తెలుగు తేజం' భాషా పటిమ పోటీలు ఎంతో గొప్ప ఆలోచన. ఆ పాఠ్య ప్రణాళికను రూపొందించి, మూడు వయో వర్గాల వారికి మూడు పాఠ్య పుస్తకాలు ఆసక్తికరంగా తీర్చిదిద్దే అవకాశం నాకు కల్పించిన పెద్దలందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. అక్షరాలతో ఆటలాడుతూ సరదాగా తెలుగు తేజం పోటీలలో పాల్గొని విజయం సాధించవచ్చు. దీనికి ముఖ్యంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం. వారు పూనుకుంటే వారి పిల్లలు విజేతలు కావడం తథ్యం.

- చొక్కాపు వెంకటరమణ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

అక్షరాల విన్యాసాలు

క, త గుణింతాలు

క, త గుణింతాలపై వచ్చే పదాలు రాయండి

కాకి	కేకి	కాంతి
కేక	కోక	కొంత
కైక	కంకి	కుంతి
కంతి	తాకు	కృతి
కోత	తాత	కైత
కోతి	తంతు	కితకిత
కూత	తూకం	

ఈ గుణింతాలపై ఇలాంటివే కొన్ని
తయారు చేయండి

అక్షరాల విన్యాసాలు

ప, ద గుణింతాలు

ప, ద గుణింతాలపై వచ్చే పదాలు రాయండి

దూది	పాప	పందెం
దాదా	పీపా	దుంప
పదం	పోపు	దీపం
పాదం	పంపు	దీప
పాదు	పెంపు	దాపు
పాద	పంపా	పది
పోదు	పాపం	పాదుపు
పంది	దాది	

ఇలాంటివే కొన్ని తయారు చేయండి

అక్షరాల విన్యాసాలు

అన్నీ కొమ్ములు

కొమ్ముల పదాలు రాయండి

కునుకు	పులుపు
కులుకు	రుషులు
కురుపు	పురుగు
గురువు	రుతువు
మునులు	సుతుడు
ముడుపు	

అక్షరాల విన్యాసాలు

అంత్యాక్షరి - కలిపితే సరి

అన్నీ మూడు అక్షరాల పదాలే. మొదటి పదం చివరి అక్షరం తరువాతి పదానికి తొలి అక్షరం.

మురారి	తిరిపెం	జానకి
రివాజు	పంచమం	కినుక
జుల్మానా	మందసం	కల్పన
నాటకం	సంస్కృతం	నలత
కంగారు	తంబుర	తనూజ
రుసుము	రభస	జనని
ముదిత	సబబు	నిత్యము
తనివి	బురద	
విఖ్యాతి	దర్వాజా	

ఇలా గొలుసు పదాలు ఎన్నయినా తయారు చేయవచ్చు

అక్షరాల విన్యాసాలు

పదనిధి

పదం చివర 'లు' వచ్చేలా రెండేసి అక్షరాల పదాలు తయారు చేయండి

1. ఊలు 2. ఏలు 3. కాలు 4. కీలు 5. కౌలు 6. చీలు 7. జూలు
8. జైలు 9. డోలు 10. తోలు 11. తేలు 12. తూలు 13. పాలు
14. బేలు 15. మేలు 16. మైలు 17. రైలు 18. రోలు 19. వాలు
20. వీలు 21. నైలు 22. వేలు

ఇలాంటి పదనిధి ని మీరు కూడా తయారు చేయండి

పద కదనం

'విజయనగరము' అనే పదంలో
నుంచి మరిన్ని పదాలు తయారు చేయండి

విజయనగరము

1. రవి 2.వినర 3. విజయము
4. జగము 5. నగ 6. గయ 7. మురా
8. విజయ 9. వినయము 10. జమున
11. నరము 12. గజము 13. జయ
14. నయము 15. జనము 16. యమున
17. నగరము 18. రజము 19. మునగ

అవసరం, పండగ, గోపాలపురం అనే పదాలతో
మీరూ చేయండి

సంయుక్తాక్షరం చేరిస్తే...

ఒక పదానికి సంయుక్తాక్షరం చేరిస్తే మరో పదం వస్తుంది

పదం - పద్యం

వాదం - వాద్యం

రమ - రమ్య

కారం - కార్యం

మనం - మన్యం

ముఖం - ముఖ్యం

పటిక - పట్టిక

ధనం - ధన్యం

వరం - వర్ణం

చరం - చర్మం

మదం - మద్యం

దాచాలంటే దాగవులే...

పద సంబంధం

పదాలలో దాగిన సరదా పదాలను వెతికి పట్టుకోండి

1. లవంగంలో దాగిన కూర పేరేమిటి?
2. హృదయంలో దాగిన కరుణ ఏది?
3. కృప కలిగిన కత్తి ఇది. దాని పేరు?
4. గారం అంటే ఖనిజం. అది దొంగిలిస్తే మరో గారం.
5. గోరు చిక్కుడులో మనం వెతికినా కనిపించనిది ఏది?
6. హొూరు ఉన్న నగరం ఏది?
7. ఎప్పుడూ కావూ కావూ అనే వ్యతిరేక భావాలు పలికే పక్షి ఏది?
8. మమేకం ఉన్న జంతువు ఏది?
9. పాటవంలో ఉన్న గానం ఏమిటి?
10. పావురములో ఉన్న సర్పం ఏమిటి?

1. వంగ 2. దయ 3. కృపాణం 4. బంగారం, కారాగారం
5. గోరు 6. లాహొూరు 7. కాకి 8. మేక 9. పాట 10. పాము

పదాల క్రీడ

ఒకే పదం - వేరు వేరు అర్థాలు

1. చెప్పు : కాలి చెప్పు, చెప్పటం

   * చెప్పు దేనితో తయారవుతుందో చెప్పు

2. తెలుపు : తెల్లని రంగు, తెలియ జెప్పటం

   * జండాలో మధ్య రంగు తెలుపు. ఆ కింద ఉన్న రంగు ఏదో తెలుపు.

3. కాలు : కాలటం, పాదము

   * కాలుతున్న ఇనుము పై కాలు పెట్టకు.

4. అడుగు : అడగటం, కొలత

   * చదరపు అడుగు నేల ధర ఎంతో అడుగు

5. మూడు : మూడు అంకె, మూడుట

   * మూడు రోజులలో వాడి ఆయువు మూడుతుందంటున్నారు వైద్యులు

6. వాడు : అతడు, ఉపయోగించు

   * వాడు వాడుతున్న బట్టలు ధరించకు.

7. నేత : నాయకుడు, చేనేత

   * నేతన్నకు నేతలు వరాల జల్లు కురిపించారు.

8. ఏరు : కాలువ, ఏరటం

   * ఏరులో పడ్డ గింజలు ఏరుకోలేము.

9. ఊరు : ఊరు, ఊరుట

   * తాపేశ్వరం ఊరు రాగానే కాజాల కోసం నా నోరు ఊరు తుంది.

పదాల క్రీడ

అక్షరం పూరించు - సకలము నీదే

1.___ లము : నాగలి
2.___ లము : రాసే సాధనం
3.___ లము : సమయం
4.___ లము : శక్తి
5.___ లము : నుదురు
6.___ లము : చోటు
7.___ లము : ఇంటికి ఉండేది
8.___ లము : కన్నము
9.___ లము : రంగులలో ఒకటి
10.___లము : వ్యవసాయ క్షేత్రం
11.___లము : పండు
12.___లము : నీరు
13.___లము : నూనె
14.___లము : చేపలు పట్టే సాధనం

జవాబులు

1.హలము 2. కలము 3. కాలము 4. బలము 5. ఫాలము
6. స్థలము 7. దూలము 8. బిలము 9. నీలము 10. పాలము
11. ఫలము 12. జలము 13. తైలము 14. గాలము

పదాల క్రీడ

పండ్లు, కూరగాయలతో ఊళ్ల పేర్లు

మీ పెద్దవాళ్లని అడిగి ఇలాంటి కొన్ని
పేర్లు సిద్ధం చేసుకోండి

మామిడికుదురు

పనసపాడు

తాటిపాక

బెండపూడి

దొండపాడు

దోసకాయలపల్లి

చెరుకువాడ

రావిపాడు

మునగపాక

కంకిపాడు

కందులపాలెం

కందికుప్ప

అల్లవరం

ఈతకోట

పదాలతో ప్రయోగాలు

ఎటు చూసినా అదే

ముందు నుంచి చదివినా, వెనుక నుంచి
చదివినా ఒకేలా ఉంటాయి. ఒకే అర్థం వస్తాయి.

వికటకవి పాలుతెలుపా రంగ నగరం
మందార దామం మీసాలసామీ గులాబీలాగు

వంటి మరికొన్ని కొత్త పదాలు పరిచయం చేసుకోండి.

రా నాయనా రా

లకోరి కోల

వినమని మనవి

నీ పంచినే చింపనీ

రామాకురా రాకుమారా

ఇలాంటివి కొన్ని తయారు చేయండి

పదాలతో ప్రయోగాలు

వికటకవి పద్యాలు

ఏ పాదానికి ఆ పాదం ఎటు నుండి చదివినా వికటకవిలా ఒకేలా ఉంటాయి. దీనిని 'పాద భ్రమకం' అంటారు. పిల్లలమఱ్ఱి పిన వీరభద్రుని 'జైమిని భారతం'లోని 8 వ ఆశ్వాసాంతంలోని పద్యం ఇది.

వీరవర కైరవరవీ
సారస భర సౌధయూధ సౌరభ సరసా
వారణ రథ్య రణరవా
తార భవనతాన మానతానవ భరతా!

విక్రాల శేషాచార్యులు రాసిన 'శ్రీ వేంకటేశ్వర చిత్ర రత్నాకరం' ఉత్తర భాగంలోని మరో పాద భ్రమకం చూద్దాం.

దామో దర రదమోదా
రామా తతరా జయ జయరా తతమారా
రామా జని నిజమారా
భూమా తత భూమతతమ భూతత మాభూ

తెలుగు సాహిత్యంలో ఇలాంటి చిత్రమైన పద్యాలు చాలా ఉన్నాయి. అవి మీకు పరిచయం చేసే ప్రయత్నమే ఇది.

పదాలతో ప్రయోగాలు

ప్రాస పదాలు

అంత్య ప్రాస పదాలు రాయండి. పదంలోని
చివరి అక్షరం రెండో పాదంలోనూ రావాలి

చెట్టు గుడ్డు కట్ట బొగ్గు
కొట్టు లడ్డు తట్ట రగ్గు

వత్తి ఒడ్డు కల్లు వెన్న
కత్తి గొడ్డు ముల్లు జున్న

తెలుపు పాపాలు గొడుగు
నలుపు గోపాలు అడుగు

ఇవి రాయటం సాధన చేస్తే చిన్న చిన్న
గేయాలు రాయ గలుగుతారు

పదాలతో ప్రయోగాలు

పద కవితలు

కంచం మంచం ఉపయోగించి చిట్టి కవిత రాయండి

తిండికి కంచం
పడకకి మంచం
ఉండాలోయ్ ఉండాలి

బలము కలము పొలము ఉపయోగించి చిట్టి కవిత రాయండి

మనిషికి బలము
రాతకి కలము
పంటకి పొలము
ఉండాలోయ్ ఉండాలి

పద కవితలు రాసే సులువైన చిట్కా

పిట్టా పిట్టా ఏమి పిట్టా?
పిట్టా పిట్టా పాల పిట్టా!

చొక్కా చొక్కా ఏమి చొక్కా?
చొక్కా చొక్కా తెల్ల చొక్కా!

పుట్టా పుట్టా ఏమి పుట్టా?
పుట్టా పుట్టా పాము పుట్టా!

మీరూ పద కవితలు రాసే ప్రయత్నం చేయండి

పదాలతో ప్రయోగాలు

జంట పదాలు

రెండు విడి పదాలుగా అనిపించి ఒకే అర్థం వచ్చేలా వాడే పదాలను 'ద్వంద్వ పదాలు' అంటారు. జంట పదాల్లా ఉండే వీటి వినియోగం తెలుగు భాషకు ఒక అలంకారం

అలసీసొలసీ	చిన్నాచితకా
ఆఘుమేఘూలు	తిండీతిప్పలు
ఉరుకులు పరుగులు	దారీతెన్నూ
ఒడ్డూపొడుగూ	నీతినియమాలు
గడ్డిగాదం	పనీపాటా
చడీచప్పుడు	మాటామంతీ

ఇలాంటివి కొన్ని తయారు చేయండి



మన వారసత్వం

తెలుగు వారి కొలతలు

జాతీయాలుగా మారిపోయిన తెలుగు వారి కొలతలు కొన్ని తెలుసుకోండి

జానెడు గుడ్డ	తొట్టెడు నీళ్లు
దోసెడు బియ్యం	తట్టెడు ఇసుక
కడివెడు పెరుగు	పట్టెడు అన్నం
కోసెడు దూరం	పుట్టెడు ధాన్యం
వీసెడు బెల్లం	బారెడు జడ
కుంచెడు కారం	మూరెడు దండ
గుప్పెడు వడ్లు	బెత్తెడు పూలు
గిన్నెడు చారు	బిందెడు పానకం
గంపెడు పళ్లు	బండెడు సున్నం
గరిటెడు పప్పు	వేలెడు పిల్లాడు
చిటికెడు ఉప్పు	పిడికెడు నువ్వులు

జంట పదాల ధ్వనులు

జంట పదాలు పరిచయం చేసే ధ్వనులు తెలుసుకోండి

తోమిన ఇత్తడి పాత్ర	: తళతళ
భారీ కాయుడి నడక	: గునగున
రహస్యంగా మాట్లాడితే	: గుసగుస
బడిలో పాఠం చదివేది	: చకచక
పిల్లలు లేని ఇల్లు	: వెలవెల
పాప కంటి నీరు	: బొటబొట
దీపాల తోరణాలతో	: ధగధగ
ఆమె చూసే చూపు	: చురచుర
అమ్మ జాగ్రత్తలు చెప్పింది	: మరీ మరీ
పాప కళ్లు ఆనందంతో	: మిలమిల
నాన్న ఏమంటాడోనని గుండె	: దడదడ
చెక్క చెప్పులతో	: టకటక
అమ్మాయి కురులు	: నిగనిగ
కుక్కను లాక్కు వెళ్లారు	: బరబర



మన వారసత్వం

పొడుపు కథలు

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలై మెదడుకు పదును పెట్టే పొడుపు కథలు కొన్ని చూడండి

ఆకు అలము
కాదు గాని ఆకు పచ్చన
కాయ సున్నం
కాదు గాని నోరు ఎర్రన
- చిలక

అడవిలో పుట్టాను
నల్లగా మారాను
ఇంటికి వచ్చాను
ఎర్రగా మారాను
కుప్పలో పడ్డాను
తెల్లగా మారాను
- బొగ్గు

చిత్రమైన చీరకట్టి
షికారు కెళ్లిందో చిన్నది
పూసిన వారింటికే గాని
కాసిన వారింటికి పోనేపోదు
- సీతాకోక చిలక

హద్దు లేని పద్దు
అదుపు లేని ఎద్దు
ఎన్నడూ ఆడొద్దు
- అబద్ధం

అరచేతిలో
లెక్కలేనన్ని ఇళ్లు
వాటికి వెళ్లే దారే గాని
వచ్చే దారి లేదు
- జల్లెడ

నాలో బోలెడు నదులు
నీళ్లు మాత్రం లేవు
బోలెడు దారులు
ఏ వాహనమూ వెళ్లలేదు
అన్ని దేశాలూ ఉన్నాయి
భూమిని మాత్రం కాను
- ప్రపంచ పటం

క్రమమైన పయనం
నల్లపూసల సైన్యం
చినుకు పడితే మాత్రం
చెల్లా చెదురే
- నల్లచీమల దండు

దూరం నుంచి ఇనుము
దగ్గరి కెళితే గుండు
పట్టుకుంటే పండు
తింటే తియ్యగుండు
- తాటిపండు

తల లేదు గాని
రక్షణకు గొడుగు ఉంది
పాము లేదు గాని
పుట్ట ఉంది
- పుట్టగొడుగు

సామెతలు

మన సంస్కృతి యొక్క పరిమళాలు మన సామెతలలో గుభాళిస్తాయి. కొన్ని ఆస్వాదించండి

కీలెరిగి వాత పెట్టినట్లు

అగ్గి మీద గుగ్గిలం

ఇంట్లో పిల్లి వీధిలో పులి

గాలిలో మేడలు కట్టు

చాప కింద నీరు

గుడ్డి కన్నా మెల్ల మేలు

పళ్ల చెట్టుకే రాళ్ల దెబ్బలు

కొరివితో తల గోక్కోవడం

నిండు కుండ తొణకదు

బూడిదలో పోసిన పన్నీరు

సామ్మొకడిది సోకొకడిది

పిల్లికి ఎలక సాక్ష్యం

గురుదేవోభవ

పురాణాలలో ప్రముఖ గురు శిష్యుల గురించి తెలుసుకోండి

ద్రోణుడు	:	పాండవులకు, కౌరవులకు గురువు, అర్జునుడికి, ఏకలవ్యుడికి గురువు
సాందీపుడు	:	కృష్ణుడికి, కుచేలుడికి గురువు
అగ్నివేశుడు	:	ద్రోణుడికి, ద్రుపదుడికి గురువు
బృహస్పతి	:	దేవతల గురువు
శుక్రాచార్యుడు	:	రాక్షసుల గురువు
విశ్వామిత్రుడు	:	రామలక్ష్మణులకు గురువు
వశిష్ఠుడు	:	రామలక్ష్మణులకు, భరతశత్రఘ్నులకు గురువు
పరశురాముడు	:	కర్ణుడికి గురువు
బలరాముడు	:	దుర్యోధనుడికి గురువు

పురాణ విజ్ఞానం

అష్టాదశ పురాణాలు

1. మత్స్య పురాణం
2. మార్కండేయ పురాణం
3. భాగవత పురాణం
4. భవిష్య పురాణం
5. బ్రహ్మ పురాణం
6. బ్రహ్మాండ పురాణం
7. బ్రహ్మ వైవర్త పురాణం
8. వరాహ పురాణం
9. వామన పురాణం
10. వాయు పురాణం
11. విష్ణు పురాణం
12. అగ్ని పురాణం
13. నారద పురాణం
14. స్కంద పురాణం
15. లింగ పురాణం
16. గరుడ పురాణం
17. కూర్మ పురాణం
18. పద్మ పురాణం

పురాణ విజ్ఞానం

సంఖ్యా నామాలు

పంచ పాండవులు

1. ధర్మరాజు
2. భీముడు
3. అర్జునుడు
4. నకులుడు
5. సహదేవుడు

షడ్రుచులు

1. ఉప్పు
2. పులుపు
3. కారము
4. తీపి
5. చేదు
6. వగరు

సప్త స్వరాలు

1. స 2. రి 3. గ 4. మ
5. ప 6. ద 7. ని

దశావతారాలు

1. మత్స్యావతారము
2. కూర్మావతారము
3. వరాహావతారము
4. నరసింహావతారము
5. వామనావతారము
6. పరశురామావతారము
7. రామావతారము
8. బలరామావతారము
9. కృష్ణావతారము
10. కల్కి అవతారము

నవగ్రహాలు

1. సూర్యుడు
2. చంద్రుడు
3. అంగారకుడు
4. బుధుడు
5. బృహస్పతి
6. శుక్రుడు
7. శని
8. రాహువు
9. కేతువు

సాహితీ సంపద

ప్రముఖుల సంక్షిప్త నామాలు

మూడక్షరాల పేర్లు

అవంతి	:	మహీధర రామమోహన రావు
పఠాభి	:	తిక్కవరపు పట్టాభిరామరెడ్డి
ప్రయాగ	:	ప్రయాగ నరసింహశాస్త్రి
బంగోరె	:	బండి గోపాలరెడ్డి
బుజ్జాయి	:	డి. ఎస్. శాస్త్రి
వీరాజీ	:	పిళ్లా కృష్ణమూర్తి
సుధామ	:	అల్లంరాజు వెంకట్రావు

అయిదక్షరాల పేర్లు

తూలికా భూషణ్	:	బుద్ధవరపు చినకామరాజు
తెనుగులెంక	:	తుమ్మల సీతారామమూర్తి చౌదరి
పురాణం సీత	:	పురాణం సుబ్రహ్మణ్య శర్మ
భైరవయ్య	:	మన్మోహన్ సహాయ్
వైశంపాయన	:	అబ్బరాజు నాగభూషణం
శశవిషాణం	:	రాంభట్ల కృష్ణమూర్తి

ఆరు అక్షరాల పేర్లు

కరుణ కుమార	:	కందుకూరి అనంతం
చెరబండరాజు	:	బద్దం భాస్కర రెడ్డి
జి. వి. కృష్ణారావు	:	గవను వెంకట కృష్ణారావు
దుర్గాబాయి దేశ్ ముఖ్	:	గుమ్మడిదల దుర్గాబాయమ్మ
బళ్లారి రాఘవ	:	తాడిపత్రి రాఘవాచార్యులు

సాహితీ సంపద

ప్రముఖుల పొట్టి పేర్లు మరికొన్ని

జాలాది	:	జాలాది రాజారావు
వెన్నెలకంటి	:	వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్
పినిశెట్టి	:	పినిశెట్టి శ్రీరామమూర్తి
సిరివెన్నెల	:	చెంబోలు సీతారామ శాస్త్రి
జొన్నవిత్తుల	:	జొన్నవిత్తుల రామలింగేశ్వర శాస్త్రి
జంధ్యాల	:	జంధ్యాల వీర వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి
వడ్డెర చండీదాస్	:	చెరుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి
భయంకర్	:	యర్నాగుల సుధాకర రావు
శిఖామణి	:	కర్రి సంజీవ రావు
రాళ్ళబండి కవితాప్రసాద్	:	రాళ్ళబండి వెంకటేశ్వర ప్రసాద రాజు
కాళోజీ	:	కాళోజీ నారాయణరావు
విహారి	:	జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి
ఎవిఎస్	:	ఎ. వి. సుబ్రహ్మణ్యం
ఎన్. ఆర్. నంది	:	నంది నూకరాజు
అంపశయ్య నవీన్	:	డి. మల్లయ్య
దేవీప్రియ	:	ఖాజా హుస్సేన్

చమత్కారాలు

పదాల్లో విరుపులు - మాటల్లో మెరుపులు

వివాహానికి కారణం-
ప్రేమ లేఖ

విడాకులకు కారణం-
ప్రేమ లేక

ప్రేమికులు రెండు రకాలు-
కీచకులు
యాచకులు

శరీరంలో వేడికి కారణాలు-
జవరాలు
జ్వరాలు

డాక్టర్లకు-
నయానా డబ్బు
భయానా డబ్బు

రాజకీయానికి రెండు మార్గాలు-
భజన చేయడం
విభజన చేయడం

గోకులాష్టమి రోజు అన్నీ-
ఉట్టి మాటలే

దువ్వక పోతే చిక్కులే-
తలను
నేతలను

శబ్ద కాలుష్యానికి కారణం-
చిన్న కారులు
విచ్ఛిన్న కారులు

బ్రహ్మచారి-
ఎప్పుడు పడితే అప్పుడు తింటాడు

భర్త-
ఎప్పుడు పెడితే అప్పుడు తింటాడు

వరులు కోరుకునేవి-
అందాలు
చందాలు

తాళం వేయక తప్పదంటారు-
నాయకులు
గాయకులు

పద్యామృతం

వేమన పద్యాలు

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్వి జనుల కెల్ల నుండు తప్పు
తప్పులెన్ను వారు తమ తప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

పట్టు పట్టరాదు పట్టి విడువ రాదు
పట్టెనేని బిగియ బట్టవలయు
బట్టి విడుచుట కన్న బరగ జచ్చుట మేలు
విశ్వదాభిరామ వినుర వేమ

సుమతీ పద్యాలు

వినదగు నెవ్వరు జెప్పిన
వినినంతనె వేగపడక వివరింప దగున్
గని కల్ల నిజము తెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిమలో సుమతీ!

బలవంతుడ నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమల చేతజిక్కి చావదె సుమతీ!

సాహితీ సంపద

'నిర్'వచనాలు

వ్యగ్యం, వినోదం, వెటకారం, ఎత్తిపొడుపుతో పాటు ఒక్కక్షణం ఆలోచింప చేసే తమాషా అయిన 'నిర్'వచనాలు !

అభినందన : నమస్కారానికి పై మెట్టు

అనివార్య కారణం : ఏదైనా కావచ్చు, అయినా ఏదీ కాదు

అనుమానం : కళ్లు లేని కబోది - కాని, చెవులు చేటలంత

సన్యాసి : బాధ లేని జీవితాన్ని గడపడానికి బాధ పడేవాడు

విద్య : ముందు ఎలా మాట్లాడాలో నేర్పించి, తర్వాత ఎలా మౌనంగా ఉండాలో చెప్పేది

రహస్యం : ఎవరికీ చెప్పవద్దని మనం అందరికీ చెప్పే విషయం

తండ్రి : ప్రకృతి ప్రసాదించిన దాత

మౌనం : కరుడు కట్టిన విజ్ఞానం

వైద్యుడు : రోగికి డబ్బు ఇబ్బందులు ఉన్నాయేమో ముందే కనుక్కునే వాడు

నిపుణుడు : ఆ రంగంలో చేయదగిన అన్ని తప్పులనూ ఇదివరకే చేసేసిన వాడు

ధనం : మనిషిని నడిపే ఇంధనం

పలుకే బంగారం

ఒక్క నిముషం తెలుగు

ఏ విషయం గురించి అయినా ఇతర భాషా పదాలు
రాకుండా ఒక్క నిముషం పాటు తెలుగులో మాత్రమే మాట్లాడాలి
కొన్ని మార్గదర్శక అంశాలు

పంచ భూతాలు

గాలి
నీరు
నేల
ఆకాశం
నిప్పు

కళలు

సంగీతం
సాహిత్యం
నాట్యం
చిత్ర కళ
శిల్పం

ప్రకృతి

చెట్లు
కొండలు
జంతువులు
పక్షులు
కీటకాలు

నిత్యం వాడే వస్తువులు

కలం
కాగితం
గడియారం
దుస్తులు
డబ్బు
సబ్బు
పేరు
ఊరు

జీవితంలో ముఖ్యమైనవి

స్నేహం
ప్రేమ
పెళ్లి
పిల్లలు
పాఠశాల
కళాశాల
విశ్వవిద్యాలయం

పంచేంద్రియాలు

కళ్లు
ముక్కు
నోరు
చర్మం
చెవులు

కీర్తి కిరీటం

తెలుగు గౌరవం

తెలుగులో ముగ్గురు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు

1. 'కవి సమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ తన 'రామాయణ కల్పవృక్షం' గ్రంథానికి తెలుగులో తొలి జ్ఞానపీఠ పురస్కారం 1970 లో పొందిన కవి పండితులు

2. 'సినారె' గా పేరు పొందిన శ్రీ సింగిరెడ్డి నారాయణరెడ్డి (డా॥ సి. నారాయణరెడ్డి) తన 'విశ్వంభర' కావ్యానికి 1988 లో తెలుగులో జ్ఞానపీఠ పురస్కారం పొందిన రెండవ కవి



3. డా॥ రావూరి భరద్వాజ తను రాసిన 'పాకుడు రాళ్లు' నవలకు 2012 లో తెలుగులో జ్ఞానపీఠ పురస్కారం పొందిన మూడవ సాహితీవేత్త

తానా - తెలుగు పరివ్యాప్తి బృందం

అంజయ్య చౌదరి లావు తానా అధ్యక్షులు

డా॥ ప్రసాద్ తోటకూర
నిర్వాహకులు, ప్రపంచ సాహిత్య వేదిక

చినసత్యం వీర్నపు
సమన్వయ కర్త, తానా తెలుగు పరివ్యాప్తి

సతీష్ కొమ్మన
ప్రాంతీయ ప్రతినిధి, డల్లాస్

లోకేష్ నాయుడు
కౌన్సిల్ ఎట్ లార్జ్

మురళి వెన్నం
బోర్డ్ ఆఫ్ డైరెక్టర్

శ్రీకాంత్ పోలవరపు
ఫౌండేషన్ కోశాధికారి

నాగరాజు నలజుల
సమన్వయకర్త, తానా పాఠశాల

రాజేష్ అడుసుమిల్లి
సమన్వయకర్త, తానా కళాశాల

మధు సుంకు
సహ సమన్వయకర్త,
తానా తెలుగు పరివ్యాప్తి

హరి శంకర్ రాజపుత్
సహ సమన్వయకర్త,
తానా తెలుగు పరివ్యాప్తి

రాధాకృష్ణ అట్లూరి
సహ సమన్వయకర్త
తానా తెలుగు పరివ్యాప్తి

ఫణి కంతేటి
సభ్యులు,
తానా తెలుగు పరివ్యాప్తి

గౌరవ సలహాదారులు, తానా తెలుగు పరివ్యాప్తి

కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత

చొక్కాపు వెంకటరమణ
అధ్యక్షులు, బాల సాహిత్య పరిషత్

వినదగునెవ్వరు చెప్పిన...

భాషా, సంస్కృతులను మన తరువాత తరంకు అందజేయాలనే సదుద్దేశంతో గత నాలుగు దశాబ్దాలుగా అమెరికాలో 'తానా' తెలుగు వారికి సేవలు అందిస్తూ, ఆస్టిన్ విశ్వవిద్యాలయంలో తెలుగు భాషను ప్రవేశ పెట్టడంలో చేసిన కృషి ఎంతో గొప్పది. 19వ 'తానా' మహా సభలలో మన తెలుగు కవులు, సాహితీ వేత్తలను ఘనంగా సత్కరించుకోవడంతో పాటు మాతృ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలలో కూడ తానా ప్రముఖ పాత్ర పోషించింది. భావితరాల భాష పెంపుదలకు తానా పాఠశాలతో పాటు 'తానా తెలుగు పరివ్యాప్తి బృందం' నిర్వహిస్తున్న 'తెలుగు తేజం పోటీలు' పిల్లలు తెలుగు నేర్చుకోవడానికి మరింత సహకారాన్ని అందిస్తుందని, అందరూ తెలుగు భాష పరివ్యాప్తికి కృషి చేయాలని కోరుకుంటూ... 'తెలుగు తేజం పోటీలు' వంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న 'తానా తెలుగు పరివ్యాప్తి బృందం' ను అభినందిస్తూ... తానా కార్యక్రమాలను ఆదరిస్తారని కోరుకుంటూ...

-మురళి వెన్నం, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్

అమ్మ చేతిలో గోరు ముద్ద తెలుగు. రుచి రాగాల పాల ముద్ద తెలుగు.అమ్మ రూపమే తీయనైన భాష. సొంత భాషపై పట్టుంటేనే...పర భాషలపై పట్టు దొరుకుతుంది. అలాంటి తెలుగు భాషని ప్రపంచంలోని నలుమూలలా వున్న తెలుగు పిల్లలకు నేర్పించి మాతృ భాష పై మక్కువ కల్పించడానికి ఈ ప్రయత్నం చేస్తున్న తానా తెలుగు పరివ్యాప్తి బృందం వారికి కృతజ్ఞతలు. తానా సంఘం వారు తెలుగు సాహిత్యానికి, తెలుగు భాషకి చేస్తున్న సేవలో అందరూ పాల్గొని తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతారని ఆశిస్తున్నాను.

- వెంకట రాజా కసుకుర్తి, కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్

ప్రవాసంలో ఉండే ప్రతి తెలుగు చిన్నారికి తెలుగు నేర్పించాలన్నది తానా పాఠశాల సంకల్పం. అమెరికాలో ఉండే చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా కరికులం తయారు చేసి, తెలుగు మాట్లాడటం, చదవడం మరియు రాయడం నేర్పిస్తున్నాము. ఈ బృహత్తర కార్యక్రమంలో తెలుగు భాషాభిమానులందరూ భాగస్వాములై ముందుకు నడిపిస్తున్నారు. భావి తరాలకు మన మాతృభాష తెలుగును అందించాలనే తానా పాఠశాల లక్ష్యానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సహకారం ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

- నాగరాజు నలజుల, పాఠశాల చైర్మన్.

కార్య నిర్వాహక బృందం

అంజయ్య చౌదరి లావు తానా అధ్యక్షులు

నిరంజన్ శృంగవరపు కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు	**జయశేఖర్ తాళ్ళూరి** పూర్వాధ్యక్షులు	**సతీష్ కుమార్ వేమూరి** కార్యదర్శి
అశోక్ బాబు కొల్ల కోశాధికారి	**మురళి తాళ్ళూరి** సంయుక్త కార్యదర్శి	**భరత్ మద్దినేని** సంయుక్త కోశాధికారి
వెంకట (రాజా) కసుకుర్తి కమ్యూనిటీ సర్వీసెస్ కో-ఆర్డినేటర్	**శిరీష తూనుగుంట్ల** కల్చరల్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్	**డా॥ ఉమా ఆరమండ్ల కటికి** ఉమెన్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్
లోకేష్ నాయుడు కొణిదల కౌన్సిల్ ఎట్ లార్జ్	**వెంకట హితేష్వర్ వడ్లమూడి** అంతర్జాతీయ సర్వీసెస్ కో-ఆర్డినేటర్	**శశాంక్ యార్లగడ్డ** స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్
డా॥ హనుమయ్య బండ్ల డైరెక్టర్	**వెంకట ఆర్ యార్లగడ్డ** ఎక్స్-అఫీషియో సభ్యులు (చైర్మన్, తానా ఫౌండేషన్)	

ప్రాంతీయ ప్రతినిధులు

నాగమల్లేశ్వర పంచుమర్తి అప్పలాచియన్	**శ్రీనివాస్ వుయ్యూరు** క్యాపిటల్	**సునీల్ కోగంటి** మిడ్ అట్లాంటిక్	**హనుమంత చెరుకూరి** మిడ్వెస్ట్
ప్రదీప్‌కుమార్ గడ్డం న్యూఇంగ్లండ్	**వంశీ వాసిరెడ్డి** న్యూజెర్సీ	**శ్రీనివాస్ గోగినేని** నార్త్	**పద్మ భోగవల్లి** నార్త్ వెస్ట్	**రత్న గుమ్మడి** సౌత్ వెస్ట్
రామ్ తోట నార్త్ కాలిఫోర్నియా	**సాయి బొల్లినేని** నార్త్ సెంట్రల్	**దిలీప్‌కుమార్ ముసునూరు** న్యూయార్క్	**రవిచంద్ర వడ్లమూడి** ఓహాయో వ్యాలీ
సరిత్ కొమ్మినేని రాఖీ మౌంటైన్స్	**ప్రతాప్ చెరుకూరి** సదరన్ కాలిఫోర్నియా	**కిషోర్ యార్లగడ్డ** సౌత్ సెంట్రల్	**వెంకటరమణ మీసాల** సౌత్ ఈస్ట్

కో-ఆర్డినేటర్స్ బృందం

ఠాగూర్ మల్లినేని మీడియా కో-ఆర్డినేటర్	**శ్రీనివాస్ కూకట్ల** ఈవెంట్ కో-ఆర్డినేటర్	**శ్రీనివాస్ యలవర్తి** మెంబర్‌షిప్ బెనిఫిట్స్ కో-ఆర్డినేటర్

ఫౌండేషన్ బృందం

వెంకట ఆర్ యార్లగడ్డ ఫౌండేషన్ చైర్మన్	**శశికాంత్ వల్లేపల్లి** ఫౌండేషన్ కార్యదర్శి	**శ్రీకాంత్ పోలవరపు** ఫౌండేషన్ కోశాధికారి
విశ్వనాథ్ నాయునిపాటి ఫౌండేషన్ సంయుక్త కోశాధికారి	**రమాకాంత్ కోయ** ఫౌండేషన్ ట్రస్టీ	**రవి సామినేని** ఫౌండేషన్ ట్రస్టీ
సురేష్ పుట్టగుంట ఫౌండేషన్ ట్రస్టీ	**శ్రీనివాస్ చంద్ గొర్రెపాటి** ఫౌండేషన్ ట్రస్టీ	**కిరణ్ గొగినేని** ఫౌండేషన్ ట్రస్టీ (నాన్-డోనార్)
పురుషోత్తం సి గుదె ఫౌండేషన్ ట్రస్టీ (నాన్-డోనార్)	**వినయ్ మద్దినేని** ఫౌండేషన్ ట్రస్టీ (నాన్-డోనార్)	**శ్రీనివాస్ ఓరుగంటి** ఫౌండేషన్ ట్రస్టీ (నాన్-డోనార్)
సుమంత్ రాంసెట్టి ఫౌండేషన్ ట్రస్టీ	**విద్యాధర్ గారపాటి** (యు.ఎస్.ఏ) ఫౌండేషన్ ట్రస్టీ (డోనార్)	**అంజయ్య చౌదరి లావు** ఎక్స్-అఫీషియో సభ్యులు (అధ్యక్షులు)

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బృందం
2021-2023

డా॥ హనుమయ్య బండ్ల డైరెక్టర్	**డా॥ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి** డైరెక్టర్ (నాన్-డోనార్)	**లక్ష్మి దేవినేని** డైరెక్టర్ (డోనార్)
జనార్ధన్ నిమ్మలపూడి డైరెక్టర్(నాన్-డోనార్)	**శ్రీనివాస్ లావు** డైరెక్టర్	**డా॥ చౌదరి జంపాల** డైరెక్టర్
మురళి వెన్నం డైరెక్టర్	**అంజయ్య చౌదరి లావు** ఎక్స్-అఫీషియో సభ్యులు (అధ్యక్షులు, ఈ.సి)	**నిరంజన్ శృంగవరపు** ఎక్స్-అఫీషియో సభ్యులు (కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు,ఈ.సి)
జయశేఖర్ తాళ్ళూరి ఎక్స్-అఫీషియో సభ్యులు (పూర్వాధ్యక్షులు)	**సతీష్ కుమార్ వేమూరి** ఎక్స్-అఫీషియో సభ్యులు (కార్యదర్శి, ఈ.సి)	**అశోక్ బాబు కొల్ల** ఎక్స్-అఫీషియో సభ్యులు (కోశాధికారి, ఈ.సి)
వెంకట ఆర్ యార్లగడ్డ ఎక్స్-అఫీషియో సభ్యులు (చైర్మన్, తానా ఫౌండేషన్)	**శశికాంత్ వల్లేపల్లి** ఎక్స్-అఫీషియో సభ్యులు (కార్యదర్శి, తానా ఫౌండేషన్)	**శ్రీకాంత్ పోలవరపు** ఎక్స్-అఫీషియో సభ్యులు (కోశాధికారి, తానా ఫౌండేషన్)

తానా పాఠశాల బృందం

నాగరాజు నలజుల సమన్వయకర్త	**వెంకట్ కొర్రపాటి** ఉపాధ్యాయులు	**డా॥ వెంకటయ్య తవ్వ** ఉపాధ్యాయులు
రజిత ఆదిమూలం ఉపాధ్యాయులు	**డా॥ అరుణజ్యోతి కోల** ఉపాధ్యాయులు	**గణేష్ నలజుల** ఉపాధ్యాయులు

సౌజన్య మూర్తులు
SPONSORS

శ్రీ వెంకట రాజా కసుకుర్తి
మరియు కుటుంబ సభ్యులు

శ్రీ మురళి వెన్నం
మరియు కుటుంబ సభ్యులు

డా. ప్రసాద్ తోటకూర
మరియు కుటుంబ సభ్యులు

శ్రీ శ్రీకాంత్ పోలవరపు
మరియు కుటుంబ సభ్యులు

శ్రీ చినసత్యం వీర్నపు
మరియు కుటుంబ సభ్యులు

శ్రీ లోకేష్ నాయుడు కొణిదల
మరియు కుటుంబ సభ్యులు

తెలుగు తేజం భాషాపటిమ పోటీల పాఠ్యప్రణాళిక
3 పుస్తకాల రచయిత

చొక్కాపు వెంకటరమణ

పరిచయం

'పిల్లలే నా ప్రపంచం' అని భావించే చొక్కాపు వెంకటరమణ పిల్లల కోసం వివిధ అంశాలపై 100 పుస్తకాలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ బాలల అకాడమీలో 'బాల చంద్రిక' పిల్లల పత్రికకు 18 ఏళ్లు సంపాదకులుగా పని చేశారు. బాల సాహిత్య పరిషత్ అధ్యక్షులుగా బాలలకు కథా రచన, గేయ రచన. కథలు చెప్పడంలో అనేక కార్య శాలలు నడిపారు. భారత దేశంలో తొలి సారిగా తెలుగులో కథలు చెప్పే పండుగ 'కథాకేళి'ని ఏడు రోజుల పాటు నిర్వహించారు. 100 నిముషాల్లో 100 కథలు చెప్పి ప్రపంచ రికార్డు సృష్టించారు. 'స్టోరీ పోటర్', 'కథాతపస్వి' బిరుదులు పొందారు. 'ఉపాధ్యాయులు తరగతి గదిలో పాఠాలను కథలలా చెప్పాలి'అనే అంశం మీద అనేక పాఠశాలల్లో కార్యశాలలు నడిపారు.

బాల సాహిత్య రంగానికి చొక్కాపు వెంకటరమణ అందించిన సేవలకు గుర్తింపుగా 2015 లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారంతో గౌరవించింది. 2018 లో డా. రామినేని ఫౌండేషన్ భారత ఉప రాష్ట్రపతి గౌరవనీయులు ఎం. వెంకయ్యనాయుడు చేతుల మీదుగా విశేష పురస్కారం ఇచ్చి సత్కరించింది. పాల్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారంతోనూ, బాలసాహితీ పురస్కారంతోనూ ప్రశంసించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా బాల సాహితీవేత్తగాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'తెలుగు భాషా సేవ విశిష్ట పురస్కారం'తోను గౌరవించాయి.

చొక్కాపు 'మేజిక్ ఫన్ స్కూల్' స్థాపించి 5000 మంది బాలలకు ఇంద్రజాలం లో ఉచిత శిక్షణ ఇచ్చారు. తెలుగులో తొలి వ్యక్తిత్వ వికాస మాస పత్రిక 'ఊయల' నడిపారు. ఇంద్రజాలంలో దేశవిదేశాలలో 7000 పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ముగ్గురు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు 'కవి సామ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ, డా. సి. నారాయణ రెడ్డి, డా. రావూరి భరద్వాజల డిక్టేషన్లు రాసే అవకాశం చొక్కాపు వెంకటరమణ కు దక్కింది.

చొక్కాపు వెంకటరమణ రాసిన రచనలు హిందీ, కన్నడ భాషలలో కి అనువాదం అయ్యాయి. గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చొక్కాపు రచనలు కొన్ని పాఠ్యాంశాలుగా పెట్టాయి. 60 ఏళ్ల కళా, సాహితీ రంగాల సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వ తపాలా శాఖ, తెలంగాణ సర్కిల్ చొక్కాపు వెంకటరమణ 73వ పుట్టినరోజు 2022 ఏప్రిల్ 1న ప్రతిష్ఠాత్మకమైన 'తపాలా చంద్రిక' స్పెషల్ కవర్' ను విడుదల చేసి గౌరవించింది.

మిగతా రెండు విభాగాల పాఠ్య ప్రణాళిక పుస్తకాలు

తెలుగు తేజం

Recommended Age Group: 15-18 years, **Kousala Group 3**

TELUGU TEJAM - Language Skills Development Competitions
Organised by: Anjaiah Choudary Lavu, President, Telugu Association of North America,
Concept: Dr.Prasad Thotakura, China Satyam Veernapu, TANA-Telugu Language promotion team,
Content & Text: Chokkapu Venkata Ramana, **Cover Artwork:** Dundrapalli Babu
Book Designing: Envizon Studio, Hyderabad, India.

©2022 TANA, All rights reserved.

Design by: www.envizonstudio.com / +91 98 4949 9191